క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉదయ్, నాయకులు

గన్నేరువరం: మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో గురువారం బ్రిడ్జి జేఏసీ సంపతి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణ జేఏసీ పోస్టర్ ఆవిష్కరించారు. మైలారం మైసమ్మగుట్ట నుంచి కరీంనగర్ వరకు మానేరు వాగుపై కిలోమీటరన్నర మేర బ్రిడ్జి నిర్మిస్తే సరిపోతుందని, 30 కిలోమీటర్ల దూరభారం తగ్గుతుందని, విద్యా, వైద్యానికి వ్యయప్రయాసలుండవని, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలకు సైతం ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాలయ్య, వీరయ్య, సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, వరాల సతీష్, గువ్వ పరుశురాములు, సుద్దాల రాజమల్లు, మామిడిపల్లి లక్ష్మణ్, నందికొండ సురేందర్‌రెడ్డి, రేపాక బాబు, మధు, అంజయ్య పాల్గొన్నారు.

జంగపల్లి ఎస్సీకాలనీలో రాజ్యాంగ దినోత్సవం



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నికేశ్, నాయకులు

గన్నేరువరం: సంవిధాన్ గౌరవ అభియాన్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో జంగపల్లి ఎస్సీకాలనీలో గురువారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రం ప్రభుత్వం తొలిసారి రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిందన్నారు. అంబేడ్కర్ ఆశయసాధనలో భాగంగా అణగారిన వర్గాల సంక్షేమానికి కేంద్రం అనేక పథకాలను చేపడుతుందని, మహిళలు రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రారెడ్డి, రామచంద్రం, అనిల్, అటికం రామచంద్రం, రాజశేఖర్, లక్ష్మీపతి, సురేందర్, నరేష్, అంసనేయులు, శ్రీనివాస్, రాము, తిరుపతి, మహేష్, బాలరాజు, వేణు, హరీష్, కిషన్, వినయ్, చంద్రశేఖర్, శ్రీను పాల్గొన్నారు.

బీసీలు పాలించే స్థాయికి ఎదగాలి



సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న నాయకులు

హుజూరాబాద్: బీసీలు అన్నిరంగాల్లో వెనకబడి ఉన్నారని పన్నులు కట్టి దేశాన్ని నడిపిస్తున్న బీసీలు యాచించే స్థాయి నుంచి పాలించే స్థాయికి ఎదగాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలో బీసీ ఆజాదీ సైకిల్ యాత్రను గురువారం జెండా ఊపి ప్రారంభించారు. బీసీలను చట్టసభల్లో కూర్చోబెట్టినప్పుడే దేశ స్థితిగతులు మారుతాయని, ఐక్యతతో హక్కులు, రాజ్యాధికారం సాధిస్తామన్నారు. సైకిల్ యాత్ర సాధకులు బత్తుల సిద్ధేశ్వర్, చాపర్తి కుమార్‌గాడ్గేలు మాట్లాడుతూ... బీసీలను ఐక్యం చేయడానికి కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో బీసీ ఆజాదీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, నియోజకవర్గ అధ్యక్షుడ తిరుపతిగౌడ్, మండల అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, కొంగర నరహరిమాల, సతీష్, విజయ్‌కుమార్ మాదిగ, మోహన్‌రెడ్డి, చంద్రయ్య మాదిగ, మూర్తి, వెంకటేష్, సుధాకర్, జహంగీర్, జై తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానం

చొప్పదండి: చొప్పదండి మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు గురువారం మున్సిపాల్ పాలకవర్గం సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. చైర్‌పర్సన్ గుర్రం నీరజభూంరెడ్డి అధ్యక్షతన కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ప్రతి వార్డులో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ పలు పనులకు తీర్మానం చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, వార్డు సభ్యులు, ఆధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అలువాల నాగలక్ష్మితిరుపతి గురువారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



జమ్మికుంట: సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



హుజూరాబాద్‌లో ఏబీవీపీ నాయకులు..

ఊరూరా నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

చొప్పదండి: మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ చొప్పదండి అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగయ్యగౌడ్, కృష్ణహరి, రమేష్‌గౌడ్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

హుజూరాబాద్: బ్రిటీష్ పాలకుల గుండెల్లో నిద్రించిన నేతాజీ మరణం లేని మహావీరుడని, ఆయన స్ఫూర్తిగా దేశంకోసం యువత తెగించి పోరాడాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నగర కార్యదర్శి జన్ను తేజ పిలుపునిచ్చారు. ఏబీవీపీ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాకు రక్తాన్నివ్వండి, మీకు దేశాన్నిస్తాను అంటూ యువతలో స్వాతంత్య్ర కాంక్ష రగిల్చాడని, జైహింద్ నినాదంతో దేశభక్తిని నింపి, అజాద్ హింద్ ఫౌజ్ స్థాపించిన సుభాష్ చంద్రబోస్ చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలన్నారు.ఈ నగర హాస్టల్స్ కన్వీనర్ పెరుగు అభిలాష్, నగర సంయుక్త కార్యదర్శి విజయ్,నగర ఉపాధ్యక్షులు భరత్, యశ్వంత్,శివ తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు...

జమ్మికుంట: పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. స్వాతంత్య్ర పోరాటంలో యువతకు ఆదర్శంగా నిలిచారని, వర్ధంతి లేని ఏకైక స్వాతంత్య్ర సమర యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేశ్, మధు, రాజు, ఇటుకాల స్వరూప,రాము, అఖిల్, శ్రీవర్ధీ, ప్రవీణ్, మహేందర్, అరవింద్, రాకేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

- అర్హులకు పథకాలు అందిస్తాం
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్/శంకరపట్నం: అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు అందిస్తామని దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. పదేళ్లుగా రేషన్‌కార్డులు, ఇళ్లు ఇవ్వలేని బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతికత లేదని, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఎంపీడీవో కృష్ణప్రసాద్, తహసీల్దార్ భాస్కర్, ఎంపీవో ప్రభాకర్, ఏవో వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, ఆలయ చైర్మన్ మల్లారెడ్డి పాల్గొన్నారు. మెట్‌పల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఆముదాలపల్లిలో షాపింగ్ కాంప్లెక్స్ భవనం, కొత్తగట్టులో గోదాంను ఎమ్మెల్యే ప్రారంభించారు. విండో చైర్మన్ సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, సీఈవో సదయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతుంటే ప్రతిపక్షాలు నిందలు వేయడం సరికాదని, అలాంటివారిని తరిమికొట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామసభలో మాట్లాడారు. అర్హులందరికీ పథకాలు అందుతాయని, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. తహసీల్దార్ రాజేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: మహాత్మానగర్‌కు చెందిన రాచపల్లి సరితాప్రసాద్‌ను కాంగ్రెస్ మహిళా విభాగం తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలిగా నియమించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి గురువారం నియమాకపత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తానని , నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేతోపాటు పలువురు నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిదండ్రులను పట్టించుకోకుంటే చర్యలు



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేశ్వరి

మానకొండూర్: మండలంలోని యువత డ్రగ్స్ బారినపడుతున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని, త్వరలో పోలీస్, ఎక్సైజ్ అధికారులతో గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహిస్తామని డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పిస్తామని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. ఈదులగట్టెపల్లిలో గురువారం మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల పేరున భూములు రిజిస్ట్రేషన్ చేయొద్దని వృద్ధాప్యంలో సరిగా చూసుకుంటారని నిర్ధారించుకున్న తర్వాతే భూములు రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. పిల్లలు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లు, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, పేరెంట్స్‌ను పట్టించుకోకపోతే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. యువత సన్మార్గంలో నడుచుకునేలా అవగాహన కల్పిస్తామని, నేషనల్ హైవే నుంచి ఈదులగట్టెపల్లికి సర్వీస్ రోడ్డు నిర్మించడం లేదని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని త్వరలోనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

గన్నేరువరం: విద్యార్థులు, యువత మత్తుపదార్థాలకు ఉండాలని ఎస్సై తాండ్ర నరేశ్ అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామయ్య, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐ రవి, ఎంఈవో హేమలత

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని కేజీబీవీలో మత్తుపదార్థాలు–అనర్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. టౌన్ సీఐ వరంగంటి రవి కార్యక్రమానికి హాజరై మత్తుపదార్థాలకు బానిసకావొద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత ఫోన్‌కాల్స్‌తో ఖాతాల్లోని డబ్బులు కాజేస్తారని సెల్‌ఫోన్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటూ ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో హేమలత, ఎస్‌వో సుప్రియ, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

బడీడు పిల్లల సర్వే



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో పావని

చిగురుమామిడి: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి పావని అన్నారు. గురువారం చిగురుమామిడి శివారులోని కోళ్లఫాంలను సందర్శించారు. పాఠశాలలకు వెళ్లకుండా తల్లిదండ్రుల వద్దే ఉంటున్న పది మంది పిల్లలను గుర్తించారు. రోజు పిల్లలను బడికి పంపాలని లేదంటే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో చిగురుమామిడి జెడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం రబియాబస్రి, టీచర్లు విష్ణు, ప్రభకార్‌రెడ్డి, ఐఈఆర్‌పీ తిరుపతి, సీఆర్‌పీ బెజ్జంకి ఆంజనేయులు పలువురు ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

హుజూరాబాద్: స్కూల్ వ్యాన్ డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని హుజూరాబాద్ ఎంవీఐ కంచి వేణు అన్నారు. పట్టణంలోని అల్ఫోర్స్ స్కూల్ వ్యాన్‌లను తనిఖీ చేశారు. బస్సు కండీషన్‌ను రోజూ చెక్ చేసుకోవాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపొద్దన్నారు. నెమ్మదిగా నడుపుతూ విద్యార్థులను పాఠశాలలకు సురక్షితంగా తీసుకరావాలని సూచించారు. ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డు గుర్రం శ్రీకాంత్ గౌడ్, బస్సు డ్రైవర్లు ఉన్నారు.

25న ర్యాలీ

హుజూరాబాద్: జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని 25న విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనున్నామని ఆర్డీవో రమేశ్‌బాబు గురువారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయిస్తామన్నారు.

సంఘాలు - నియామకం

చొప్పదండి: చొప్పదండి మండల వస్త్రోత్పత్తిదారుల సంఘం కార్యవర్గాన్ని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇప్పనపల్లి రాజేశం, ఉపాధ్యక్షులుగా మెరుగు ఓదెలు, ఎలిగేటి శ్రీనివాస్, ఎలిగేటి గంగరాజు, ప్రధానకార్యదర్శిగా ఎనగందుల మల్లేశం, కోశాధికారిగా కట్ల నాగరాజు, సహాయ కార్యదర్శిగా అనుమాండ్ల లక్ష్మీరాజం, కట్ట మల్లేశం, చెట్టిపల్లి రాజకొంరెల్లి, రేబికుంట రాజయ్య, గౌరవాధ్యక్షుడిగా ఎన్నం మునీందర్, కార్యవర్గ సభ్యులుగా కృష్ణహరి, మల్లేశం, ఎలిగేటి పెద్ద శ్రీనివాస్, పోతురాజయ్య, వడ్లకొండ రాములు, జక్కని కైలాసం, వెంకటేశం ఎన్నికయ్యారు.

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గడమల్ల గంగారాంను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నియామకానికి కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాచారం

రేపు వేలం

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో 25న వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈవో సుధాకర్ తెలి పారు. కొత్తగట్టు జాతర సందర్భంగా ఫిబ్రవరి 1నుంచి 28వ తేదీ వరకు కొబ్బరికాయలు, ప్రసాదం పూజాసామగ్రి అమ్మకం, కొబ్బరి ముక్కలు సేకరణకు రూ.30 వేల ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

జమ్మికుంట: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలంలోని లబ్ధిదారులకు శుక్రవారం ఎంపీడీవో మీటింగ్ హాల్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నామని తహసీల్దార్ రమేశ్ గురువారం తెలిపారు. మండలానికి చెందిన 86 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు గురువారం రైతులు వినతిపత్రం అందించారు. అంబాల్‌పూర్ వద్ద రోడ్డు ఎత్తుగా ఉన్నందున ఎల్ఎండీ నుంచి సాగునీరు అందడం లేదని, ఎత్తు తగ్గించి పంట పొలాలకు కాలువ ద్వారా నీరు అందించాలని రైతులు వేడుకున్నారు.

విమర్శలు సహించం

వీణవంక: ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ అన్నారు. చల్లూరులో గురువారం మాట్లాడారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని, ప్రజలు ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో కంకణాల జగదీశ్వర్‌రెడ్డి, అలే మధుసుదన్, కుమార్, ఈదునూరి పైడికుమార్ తదితరులు ఉన్నారు.

పాపన్న ఆశయాలను కొనసాగించాలి

హుజూరాబాద్: గౌడ కులస్తులు సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించడానికి కృషి చేయాలని మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్‌లో మాట్లాడారు. సైదాపూర్ మండలం సర్వాయిపేటలో కొమ్ము గుట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారని, గౌడ కులస్తులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విజయవంతం చేయండి

చొప్పదండి: భవన నిర్మాణరంగ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న హైదరాబాద్ లెబర్ ఆఫీస్ వద్ద చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ కోశాధికారి మధు పిలుపునిచ్చారు. ధర్నా కరపత్రాన్ని గురువారం చొప్పదండిలో ఆవిష్కరించారు. నాయకులు సంపత్, కుమారస్వామి, మోహన్, తిరుపతి, భూమయ్య, లాలుప్రసాద్, రాజ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆసరా అక్రమ పింఛన్లపై పిల్

జమ్మికుంట: ఆసరా అక్రమ పింఛన్ల వ్యవహారంపై ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేయనున్నట్టు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ తెలిపారు. గతంలో అక్రమ పింఛన్ల వ్యవహారంపై విచారణ నిలిపివేసిన ఏసీబీ తీరును నిరసిస్తూ, సమగ్ర విచారణ కోసం హైకోర్టులో పోరాడేందుకు కావాల్సిన పత్రాలను గురువారం హైకోర్టు అడ్వకేట్ బుచ్చిరెడ్డికి అందజేశారు.

జాబ్ మేళాకు స్పందన



జాబ్‌మేళాకు హాజరైన దివ్యాంగులు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. హుజూరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి 146 మంది హాజరయ్యారు. తహసీల్దార్ కనకయ్య, ఇన్‌చార్జి డీడబ్ల్యూవో సబిత, వివిధ కంపెనీల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్: హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధి కొత్తపల్లి గ్రామ శివారులోని శ్మశాన వాటికలో సౌకర్యాలు లేకపోవడంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి శ్మశానవాటికలో కనీస వసతులు కల్పించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సమ్మయ్య,హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్, సెల్ నంబర్: 7032651516

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

చొప్పదండిని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర: చొప్పదండి నియోజకవర్గాన్ని తెలంగాణకు రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర–బోయినిపల్లి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కాసారం గ్రామం ద్వారా గర్శకుర్తి గ్రామం వరకు రూ.2.50 కోట్లతో నిర్మించిన తారురోడ్డు గురువారం ప్రారంభించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో విమాట్లాడారు. అభివృద్ధి కోసం పాటుపడాలని, కొందరు నాయకులు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజాపాలనకు హాజరైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారని, నారాయణపూర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి పూర్తి స్థాయిలో సాగునీరందిస్తామన్నారు. గంగాధరలో డిగ్రీ కళాశాల ప్రారంభానికి ప్రయత్నిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తూ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తుందన్నారు. 26 నుంచి రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్‌రెడ్డి, బూర్గు గంగన్న, అట్ల రాజశేఖర్‌రెడ్డి, పడిదపల్లి కిషన్,తోట కరుణాకర్, ముత్యం శంకర్, రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, మ్యాక వినోద్,అలువాల తిరుపతి, మేర్గ కొండయ్య,గుజ్జుల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

'సర్పంచ్ ఎన్నికల కోసమే గ్రామ, వార్డుసభలు'

జమ్మికుంట/వీణవంక: సర్పంచ్ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ, వార్డుసభల పేరుతో రాజకీయం చేస్తోందని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంట, వీణవంక మండలాల్లోని గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా జరగడంలేదని, సర్పంచ్ ఎన్నికల కోసమే ప్రభుత్వం గ్రామసభల పేరుతో కాలయాపన చేస్తుందని, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తే ఒక్కో గ్రామానికి 20 ఇళ్లు కూడా వచ్చేలా లేదని మండిపడ్డారు. వెంట నాయకులు వాల బాలకిషన్‌రావు, మునిపట్ల తిరుపతిరెడ్డి, మాడ సాధవరెడ్డి, జక్కు నారాయణ, బొంగోని రాజయ్య, తాండ్ర శంకర్ తదితరులున్నారు.





సైదాపూర్: మాట్లాడుతున్న ఆఫీసర్లు, గన్నేరువరం: అధికారులను వేడుకుంటున్న జంగపల్లి గ్రామస్తులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సైదాపూర్: అర్హులకు పథకాలు అందుతాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు నిరంతర ప్రక్రియ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అర్హుల జాబితా చదివి వినిపించారు. పేర్లు రానివారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

రామడుగు: మండలంలోని వివిధ గ్రామాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్రజలు పలు సమస్యలను విన్నవించారు.

మానకొండూర్: సంక్షేమ పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని గ్రామసభల్లో అధికారులు భరోసా కల్పిస్తున్నారు. ఇరవై రోజులు ఉపాధి హామీ పనికి వెళ్లిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని, కొంత మంది నిరుపేదలు భూమి లేదని ఈ ఏడాది ఈజీఎస్ పనికి వెళ్లలేదని పథకానికి తమనూ కూడా అర్హుల లిస్టులో చేర్చాలని దరఖాస్తులు చేసుకున్నారు. విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చారు.

గన్నేరువరం: మండలంలో ప్రజాపాలన గ్రామసభలు గురువారంతో ముగిశాయి. అర్హులమైనా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాల జాబితో పేరు లేదని పథకాలను వర్తింపజేయాలని పలువురు అధికారులను వేడుకున్నారు. మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

అదృశ్యం కేసు

జమ్మికుంట: యువతి అదృశ్యం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. వివరాల ప్రకారం మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంటకు చెందిన యువతి హన్మకొండలో ఐడీ ఈసెట్ కోచింగ్ తీసుకుంటోంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి రాగా బుధవారం అర్ధరాత్రి నుంచి కనబడటం లేదని, బంధువులను సంప్రదించినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి ఫిర్యాదుతో గురువారం కేసు నమోదు చేశామన్నారు.

ఎంపీడీవోకు ఫిర్యాదు

గన్నేరువరం: మండంలోని యాస్వాడ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మేట్‌పై ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌కు గురువారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఉపాధిహామీ పథకంలో పనులు చేయకున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మామిడిపెల్లి లక్ష్మణ్, సతీష్, బాలయ్య, అంజయ్య, అనిల్, సంజీవ్, హరిక్, అంజయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన నెమళ్లు

వీణవంక: మండలంలోని కొండపాక గ్రామ శివారులో రెండు నెమళ్లు అస్వస్థతకు గురి కావడంతో గ్రామానికి చెందిన ఈదునూరి కుమార్ ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చాడు. అధికారులు గ్రామానికి చేరుకొని నెమళ్లను పరిశీలించారు. వరి పొలంలో చీడపీడల నివారణకు రైతులు మందులు చల్లుతుండటంతో ఆ నీటిని తాగిన పక్షులు అస్వస్థతకు గురైనట్లు గ్రామస్తులు తెలపగా అధికారులు ప్రాథమిక చికిత్స చేసి వదిలేసినట్లు సమాచారం.

తిరుపతికి నివాళి

శంకరపట్నం: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గ్రామీణ పేదల సంఘం నాయకుడు దేవునూరి తిరుపతికి రాష్ట్ర కార్యదర్శి వెంకటాద్రి నివాళి అర్పించారు. అనారోగ్యంతో తిరుపతి మృతిచెందగా గురువారం అంత్యక్రియల్లో శ్రీహరి, రాజమల్లు, శంకర్, పాల్గొన్నారు.